నిద్రపోతున్న నిఘా నేత్రం!

• జోరుగా దొంగతనాలు • మరమ్మతు చేయాలంటున్న స్థానికులు • విస్మరిస్తున్న అధికారులు


త్యాగరాయగానసభ గల్లీ పీపుల్స్‌పార్క్ వెళ్లేదారిలో..


ఇందిరాపార్క్ నుంచి వీఎస్టీ చౌరస్తా వరకు సీసీ కెమెరాలులేని స్టీల్‌బ్రిడ్జి


వివేక్‌నగర్ హెచ్‌ఎస్‌ఆర్ అపార్ట్‌మెంట్ వద్ద పనిచేయాని సీసీ కెమెరా

చిక్కడపల్లి: నేరాలు, దొంగతనలు, ప్రమాదాలను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన నిఘా కెమెరాల పనిచేసేలా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు వాటిని విస్మరిస్తుండటంతో దిష్టి బొమ్మల్లా మారుతున్నాయి. దొంగతనాలు, స్నాచింగ్‌లు, ప్రమాదాలు, దృష్టి మళ్లించి డబ్బులు ఎత్తుకెళ్లాడం , వాహనాలు చోరీ చేయడం, సెల్‌ఫోన్ లాక్కొని పారిపోవడం ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయి. ప్రధానంగా చిక్కడపల్లి, త్యాగరాయ గనసభ, వివేక్‌నగర్, పీపిల్స్ పార్క్, హెచ్‌ఎస్‌ఆర్ అరుట్ల, జవహర్‌నగర్, బాగ్‌లింగంపల్లి, రిసాల గడ్డ, అశోక్‌నగర్, ఆర్టీసీ క్రాస్‌రోడ్డు తదితర ప్రాతాల్లో సీసీ కెమెరాలు పనిచేయడం లేదని స్థానికులు వాపోతున్నారు.

తరచూ దొంగతనాలు..

◆ ఇప్పటికే వివేక్‌నగర్ పీపీల్స్ పార్క్ ప్రాంతంలో గతంలో బంగారు నగలు, నగదు దొంగిలించారు. ఇటీవల హెచ్‌ఎస్‌ఆర్ ఆరుట్ల అపార్ట్‌మెంట్ వద్ద దొంగ యాక్టివోండాపై వచ్చి కిరాణషాప్‌లో ఉన్న మహిళను దృష్టి మరల్చి నగదుతో ఉండాయించాడు. అంతేగాక చిక్కడపల్లి మెయిన్‌రోడ్డులో హిమాలయ మెడికల్ షాప్ ప్రాంతంలో పేపర్ షాపులో పేపర్స్ పెట్టికుని వచ్చేలోపే తన బైక్‌ను ఓ దొంగ తీసుకెళ్లాడు. పార్క్‌చేసిన వాహనాల బ్యాటరీలు, బైక్‌లు, సైకిళ్లను దొంగిలిస్తున్న సంఘటనలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి.

◆ చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 7,385, కెమెరాలు ఉండగా 385 పని చేయడం లేదు, ఎల్ అండ్ టీ కెమెరాలు 164 ఉండగా 135 పని చేస్తున్నాయి. కమ్యూనిటీ కెమెరాలు 262 ఉండగా 215 పని చేస్తున్నాయి. 465 కెమెరాలు పని చేయడం లేదు. మొత్తం కెమెరాలు 7,811 కాగా పనిచేసేవి 7,350, పనిచేయనివి 462 ఉన్నాయి. దీనికి పోలీస్ కానిస్టేబుల్ వీటిని నిత్యం పర్యవేక్షిస్తుంటాడు.

స్టీల్‌బ్రిడ్జిపై నిత్యం ప్రమాదాలు..

◆ వీఎస్టీ నుంచి చౌరస్తా నుంచి ఇందిరపార్క్ చౌరస్తా వరకు ఏర్పాటు చేసిన రెండున్నర కిలో మీటర్ల వరకు ఏర్పాటు చేసిన స్టీల్ బ్రిడ్జిపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి, దీనికి తోడు ఇక్కడ సీసీ కెమెరాలు లేవు ఇక్కడి నుంచి సీఎం, వీవీఐపీలు, వీఐపీలు కూడా వెళ్తుంటారు. దీనికి తోడు జాయిరైటర్స్, పోకిరులు వెళ్తు వాహనాదారులను ఇబ్బందులకు గురిచేస్తుంటారు. చాలా మందికి ఉద్యోగులు,విద్యార్థులు, ప్రమాదాల బారిన పడిన ఘటనలు అనేకం. ఇక్కడ సుమారు 40సీసీ కెమెరాలు అవరసమవుతాయని పోలీసులు భావిస్తున్నారు.

మరమ్మతు చేయించాలి

వివేక్‌నగర్‌లో రోడ్డుపై ఉన్న సీసీ కెమెరాలు పనిచేయడపోవడంతో దొంగ దృష్టి మరల్చి డబ్బులు తీసుకెళ్లాడు. వివేక్‌నగర్, పీపీల్స్‌పార్క్, హెచ్‌ఎస్‌ఆర్ అపార్ట్‌మెంట్ వైపు ఉన్న సీసీ కెమెరాలకు మరమ్మతు చేయించి దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి.

– బి.స్రవంతి, వివేక్‌నగర్ గృహిణి

నిరంతరం నిఘా ఉంటుంది..



చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో నాణ్యాతమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. సీసీ కెమెరాల నిఘా ఎప్పుడు ఉంటుంది. అదే విధంగా నేను సైతం, ఎల్‌ఎఅండ్‌టీ, కమ్యూనిటీ సర్వీస్ సీసీ కెమెరాలు, మరిన్ని ఏర్పాటు చేసేందుకు ప్రజలు, శాంతి కమిటీలు, వాణిజ్య వ్యాపార, విద్యా సంస్థలు, మెస్‌లు, హాస్టళ్లు, ఇతరులు ముందుకు రావాలి. నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలి.

– రాజునాయక్, ఇన్‌స్పెక్టర్ చిక్కడపల్లి

అంకితభావంతో పనిచేస్తే సమాజంలో ప్రత్యేక గుర్తింపు

చిక్కడపలి: అంకితభావంతో పనిచేస్తే సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తాయని ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని లక్ష్మీగణపతి ఆలయ ఈఓ లక్ష్మారెడ్డి అన్నారు. లక్ష్మీగణపతి ఆలయ అర్చకుడు కాశీనాథశర్మ పదవీ విరమణ కార్యక్రమం శనివారం ఆలయం ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా కాశీనాథశర్మ, రాజమణి దంపతులను భక్తులు, ఆలయ మాజీ చైర్మన్లు రామ్మోహన్‌రావు, బీఎస్ శ్రీనివాస్‌రావుయాదవ్, ప్రస్తుత చైర్మన్ మారిశెట్టి నర్సింగరావు, సిబ్బంది, అర్చకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయ ఈఓ దేవనాథం, కమిటీ సభ్యులు శివకుమార్ భానుచందర్, భాగ్యలక్ష్మి, సాయికీర్త్, గుర్రం దినేష్, గజానంద్, నేతలు రాకేష్‌కుమార్, అభిషేక్‌కెనడీ, జగదీశ్‌బాబు, శీలం సత్యనారాయణ, గుర్రం చంద్రకళ పాల్గొన్నారు.

నాలా పనులు పూర్తి చేయాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: నల్లకుంట పద్మకాలనీలో అసంపూర్తంగా నిర్మించిన నాలా పనులను వెంటనే పూర్తి చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జావెద్ డిమాండ్ చేశారు. శనివారం పద్మకాలనీలోని నాలా పనులను డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా జావెద్ మాట్లాడుతూ.. రెండేళ్ల క్రితం వరదల్లో వచ్చినప్పుడు అధికారులు పూర్తి స్థాయిలో స్లాబ్ నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు కొద్ది దూరమే నిర్మాణం చేసి వదిలేశారన్నారు. నిర్మాణం చేసిన స్లాబ్ చివరిలో రక్షణ గోడ కూడా నిర్మించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజయ్య, సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ముషీరాబాద్: ముషీరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2009–2010వ బ్యాంచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం జరిగింది. 15 ఏళ్ల అనంతరం విద్యార్థులు ఒకే చోట కలుసుకోని యోగక్షేమాలు, ఆనాటి గుర్తులు జ్ఞాపకం చేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులు బ్రహ్మారాంభ, పరిమళ, శ్రీనివాస్, అరుణ, శైలజ, సిద్దేశ్వర్, శ్రీరాజపద్మ, హేమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కిరణ్, జంగయ్య, రాజు మాట్లాడుతూ..15 ఏళ్ల అనంతరం అందరం కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, శ్రీలత, హేమలత, మౌనిక, మేరీ, సుమలత, పుష్పలత, రజని, రాధిక పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



అంబర్‌పేట: అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సూచించారు. శనివారం గోల్నాక డివిజన్ తిరుమలనగర్‌లో రూ.20లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. ప్రజలు ఎవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకు రావాలని సూచించారు.

అవార్డుల అందజేత

కాచిగూడ: వైశ్య అచీవర్స్ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలు అన్వయ కన్వెన్షన్‌లో వైశ్య అచీవర్స్ అవార్డ్స్ చైర్మన్ మడిపడిగె రాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్, మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, బండారు సుబ్బారావు, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కాల్వ సుజాత, పద్మశ్రీ బ్రహ్మానందం, సినీనటి ఐశ్వర్య రాజేష్, విశిష్ట అనంద్, వర్చుసా వెంకట్, కులకర్ణి, మణిదీప్ తదితరులు పాల్గొని వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వైశ్య ప్రముఖులను వైశ్య అచీవర్స్ అవార్డ్స్‌తో సత్కరించి అభినందించారు.

వ్యక్తి ఆత్మహత్య

ముషీరాబాద్: ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ వ్యక్తి దుకాణంలోనే ఆత్మహత్య చేసుకున్న ఘటన ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాంనగర్ చౌరస్తాలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం.. డి.సంతోష్‌కుమార్ హుస్సేనీ ఆలంలో నివసిస్తూ రాంనగర్ చౌరస్తాలో బట్టల దుకాణం నిర్వహిస్తున్నాడు. మహేశ్వరానికి చెందిన మహిళను 2015లో పెళ్లి చేసుకోగా వారికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం. నెల రోజుల నుంచి అత్తగారిని వ్యాపారం నిమిత్తం డబ్బులు కావాలని అడుగుతుండగా ఇటీవల రూ.2 లక్షల అందజేశారు. ఇదిలా ఉండగా శనివారం ఫోన్ చేసి మీ అల్లుడు షాపులో ఆత్మహత్య చేసుకున్నాడని సమాచారం అందించడంతో వారు పోలీసులకు సమాచారం ఇచ్చి ఘటన స్థలానికి చేరుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం సంతోష్ మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గొప్ప కమ్యూనిస్టు యోధుడు రఘుపాల్


మాట్లాడుతున్న బివి.రాఘవులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: గొప్ప కమ్యూనిస్టు యోధుడు రఘుపాల్ అని తన జీవితాంతం బలిహీన వర్గాల సమస్యలపైన పోరాటం చేశారని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి.రాఘవులు అన్నారు. శనివారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఎం గ్రేటర్ హైదరాబాద్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సీపీఎం రాష్ట్ర నాయకుడు జి. రఘుపాల్ సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాఘవులు మాట్లాడుతూ..తాను నమ్మిన సిద్ధాంతాల కోసం పేదల పక్షాన పోరాడిన గొప్ప వ్యక్తి రఘుపాల్ అన్నారు. తన చివరి వరకు ఎత్తిన జెండాను దించలేదని ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు ఎస్. వీరయ్య, డీజీ నరిసింహారావు, ఎం.సాయిబాబు, టి.జ్యోతి, ఎం.శ్రీనివాస్, సత్యం , ఎం.వెంకటేష్ పాల్గొన్నారు.

అనుమతులు లేని యూనివర్సిటీలపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాష్ట్రంలో అనుమతులు లేకుండా నడుస్తున్న బీటెక్ నకిలీ యూనివర్సిటీలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు, ఉపాధ్యక్షుడు అశోక్‌రెడ్డి మాట్లాడుతూ..ఇలాంటి నకిలీ యూనివర్సిటీలపై చర్యలు తీసుకోకుండా ఉన్నత విద్యామండలి, ప్రభుత్వ ఉన్నతాధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. యూజీసీ, ఏఐసీఈటీ అనుమతులు లేకుండా క్యాంపస్‌లు ప్రారంభించి భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. ఇంత జరుగుతున్నా ఉన్నత విద్యామండలి స్పందించకపోవడం విచారకరం అన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు లెనిన్ గువెరా, నాగేందర్, స్టాలిన్, శ్రీమన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అహల్యాబాయి స్ఫూర్తిదాయకం


ర్యాలీలో పాల్గొని నాయకులు

చిక్కడపల్లి: మనదేశంలో ఎన్నో దేవాలయాలు నిర్మించిన అహల్యాబాయి మహిళలకు స్ఫూర్తిదాయకమని బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు గుండగోని భరత్‌గౌడ్ అన్నారు. గత వారం రోజులుగా కొనసాగుతున్న అహల్యాబాయి జయంతి ఉత్సవాలు చివరిరోజు సందర్భంగా శనివారం రాత్రి బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భరత్‌గౌడ్ మాట్లాడుతూ.. అహల్యా బాయి సేవలు మరువలేనివని అందరూ ఆమె బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శిల్పారెడ్డి, శ్యాంసుందర్‌గౌడ్, సుప్రియనవీన్‌గౌడ్ రచనశ్రీ, ఎ.పావనివినయ్‌కుమార్, రవిచారి, శివాజీ, అనిల్‌కుమార్, కంచికుమార్ పాల్గొన్నారు.

గోమాతకు హిందూ సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు


జేసీబీ సాయంతో ఆవును డీసీఎం వ్యాన్‌లోకి ఎక్కిస్తున్న దృశ్యం

ముషీరాబాద్: గత అనేక ఏళ్లుగా పెంచుకున్న ఆవు చనిపోగా హిందూ సంప్రదాయ పద్ధతిలో పార్శిగుట్ట శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించిన ఘటన అడిక్‌మెట్‌లో చోటు చేసుకుంది. బహదూర్‌నగర్ బస్తీకి చెందిన వెంకటేష్‌యాదవ్ కుటుంబం నాలుగు దశాబ్దాలకు పైగా ఆవులను పెంచుతూ పాలను విక్రయిస్తున్నారు. 25 ఏళ్ల వయస్సు ఉన్న లక్ష్మి అనే ఆవు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. ఒక మహిళను ఎలాగైతే అంత్యక్రియలు నిర్వహిస్తారో అదే విధంగా సాంప్రదాయ పద్ధతిలో గోమాతను అలంకరించి జేసీబీ సాయంతో డీసీఎం వాహనంలోకి ఎక్కించి పార్శిగుట్ట శ్మశానవాటికకు తీసుకువెళ్లి అంతిమ కార్యక్రమాలు నిర్వహించారు.

పొగాకు ఉత్పత్తులు ఆరోగ్యానికి హానికరం

కాచిగూడ: పొగాకుకు దూరంగా ఉండటంతో పాటు పొగాకు వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి అన్నారు. బ్లిస్ బర్గ్ ఫ్యూచర్ ఆఫ్ హోప్, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక హోటల్‌లో జాతీయ స్థాయి ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన కుమారస్వామి మాట్లాడుతూ.. పొగాకు ఏ రూపంలో తీసుకున్నా నష్టమే అని, శరీర అవయవాలపై పొగాకు తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. పొగాకు కారణంగా పలు రోగాలకు గురై ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏటా సుమారు 80 లక్షల మంది మృత్యువాత పడుతున్నారని, కేన్సర్ మరణాల్లో 50 శాతం పొగాకు సేవించడం వల్లనే జరుగుతున్నాయని తెలిపారు. వైద్య నిపుణులు డాక్టర్ వినయ్ సరికొండ మాట్లాడుతూ.. ప్రపంచ ఆరోగ్య సంస్థ 1987లో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం ఏర్పాటు చేసి పొగాకుతో సంభవించే వ్యాధులపై వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమాదేవి, హేమంత్ బత్తుల, తదితరులు పాల్గొన్నారు.



భగవద్గీత ఉపనిషత్తుల సారం

నల్లకుంట: భగవద్గీత ఉపనిషత్తుల సారమని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచకుడు మోర్ల హరికృష్ణ పేర్కొన్నారు. న్యూ రామాలయం ధర్మకర్తల మండలి, శ్రీ రామనామ కోటి లేఖన మహా సంఘం, సనాతన ధర్మ ప్రచార సమితి సంయుక్తాధ్వర్యంలో శనివారం న్యూ నల్లకుంటలోని శ్రీ సీతారామాంజనేయ సరస్వతి ఆలయ ప్రాంగణంలో 'భగవద్గీత పారాయణ' కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి హాజరైన ప్రవచకులు మోర్ల హరికృష్ణ, వేముల వేణు గోపాల్‌తో కలిసి భగవద్గీతలోని 6,12,15వ అధ్యాయాలు(ఆత్మ సంయమ యోగం, భక్తి యోగం, పురుషోత్తమ ప్రాప్తి యోగం) పారాయణ చేస్తూ అందులోని సారాంశాన్ని వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భగవద్గీతను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకై అన్ని దేవాలయాల్లోనూ పారాయణ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ ఏడాది నవంబర్‌లో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో భారీ ఎత్తున పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. గోపాల్ రావు, తిరుమల రావు, మురళీకృష్ణ, సర్వా శ్రీనివాస్ పాల్గొన్నారు.

వాంబే గృహాలను ఖాళీ చేసే ప్రసక్తే లేదు


టౌన్‌ప్లానింగ్ అధికారులను నిలదీస్తున్న వాంబే కాలనీవాసులు

కవాడిగూడ: వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు శిథిలావస్థకు చేరిన వాంబే గృహాలు, మిగత బస్తీలకు శనివారం నోటీసులు అందజేశారు. అందులో భాగంగా మూడో రోజు కవాడిగూడ భీమా మైదాన్‌లో టౌన్‌ప్లానింగ్ అధికారులు హర్షిత, మౌనిక, సిబ్బంది జగన్, అనిల్‌తోపాటు కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ బస్తీకి వచ్చారు. బస్తీలోని మహిళలంతా టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది, కార్పొరేటర్, బీజేపీ నేతలను చుట్టుముట్టారు. ఎన్నో ఏళ్లుగా ఒక్కడే పనిచేసుకుంటూ జీవనోపాధి సాగిస్తున్న తాము ఉన్న ఫలంగా తమ ఇళ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని వారం పదిహేను రోజుల్లో ఖాళీ చేయాలంటే ఎలా అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో కార్పొరేటర్, టౌన్ ప్లానింగ్ అధికారులు బస్తీ వాసులకు వెంటనే ఇళ్లు ఖాళీ చేయాలని మీకు ఇచ్చిన నోటీసుల్లో లేదని వెంటనే మరమ్మతులు చేసుకోవాలని, లేదా ఇళ్లను ఖాళీ చేయాలని ఉందని వారు వివరించడంతో స్థానిక మహిళలు, బస్తీ వాసులు శాంతించారు. ఈ సందర్భంగా బస్తీ మహిళలు మాట్లాడుతూ..తమ బస్తీకి ఎవరు వచ్చి నోటీసులు ఇచ్చినా తీసుకునే ప్రసక్తే లేదని, ఇళ్లను ఖాళీ చేయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు జి.వెంకటేష్, పరిమల్‌కుమార్, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సలంద్రి దీలిప్ యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎ.ప్రభాకర్ గంగపుత్ర, బస్తీ కమిటీ అధ్యక్షుడు కె.శంకర్, బీజేపీ నాయకులు బొల్ల రమేష్ పాల్గొన్నారు.

స్కూల్ ఫీజులు పెంచకుండా చర్యలు తీసుకోవాలి

ముషీరాబాద్: ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు అధిక ఫీజులు పెంచకుండా ప్రభుత్వం దృష్టిసారించాలని తెలంగాణ స్టూడెంట్స్, పేరెంట్స్ అఫిలేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీశైలంయాదవ్ అన్నారు. శనివారం గాంధీనగర్‌లో టీఎస్‌పీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యాశాఖ నిబంధనల ప్రకారం 10 శాతం లోపే ఫీజులు పెంచాలని చట్టాలు ఉన్నప్పటికీ అందుకు విరుద్ధంగా స్కూల్ యాజమాన్యాలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతూ విద్యార్థుల తల్లిదండ్రులపై పెనుభారం మోపుతున్నారని ఆరోపించారు. స్కూల్ బుక్స్, యూనిఫాం, స్టేషనరీ స్కూల్‌లోనే కొనాలని నిబంధనలు పెడుతూ వేల రూపాయలు దండుకుంటున్నారని ఇలాంటి స్కూల్ యాజమాన్యాలపై విద్యాశాఖ ఉన్నతాధికారులు, ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో శ్రీకాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

కలుషిత నీటి సరఫరాను అరికట్టాలి



కాచిగూడ: తాగునీటి సరఫరాలో మురుగునీరు కలిసి వస్తుండటంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారని కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ అన్నారు. శనివారం లింగంపల్లిలో జలమండలి అధికారులతో పర్యటించి స్థానికులతో మాట్లాడారు. నల్లాలో కలుషితమైన నీరు వస్తుందని వెంటనే సమస్యను పరిష్కరించాలని కార్పొరేటర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఏఈ భావన, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్, బీజేపీ నేతలు బల్వీర్, శీర్‌సాగర్, కృష్ణ, భీమ్‌రాజ్, రవియాదవ్, రామకృష్ణ పాల్గొన్నారు.

ఉత్తమ సేవలతోనే గుర్తింపు

కాచిగూడ: విధి నిర్వహణలో ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా ఉత్తమ సేవలందించడంతోనే సమాజంలో ఉద్యోగులకు తగిన గుర్తింపు లభిస్తుందని పలువురు ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘాల నేతలు, రాజకీయ ప్రముఖులు అన్నారు. శనివారం నారాయణగూడలోని ఐపీఎంలో డిప్యూటీ డైరెక్టర్ (బయో కెమిస్ట్రీ)గా పదవీ విరమణ చేసిన జి.రామలతకు ఉద్యోగ విరమణ సన్మానోత్సవ అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఐపీఎం డైరెక్టర్ డాక్టర్ చెలుమల్ల శివలీల, టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ అసోసియేట్ అధ్యక్షుడు ఎం.సత్యనారాయణ గౌడ్, ఐపీఎం యూనిట్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ రావు, కార్యదర్శి ప్రదీప్, ఆర్.నవీన్ కుమార్ పాల్గొని జి.రామలత చేసిన సేవలను కొనియాడారు.



రామలతను సన్మానిస్తున్న సత్యనారాయణ గౌడ్

నూతన కార్యవర్గం ఎన్నిక


నూతన కార్యవర్గాన్ని ప్రకటిస్తున్న ఎన్నికల అధికారి సంజయ్‌సింగ్

ముషీరాబాద్: విద్యానగర్ హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఎన్నికల అధికారి సంజయ్‌సింగ్ నూతన కమిటీని శనివారం ప్రకటించారు. సొసైటీ అధ్యక్షుడిగా కె.ఎల్.కాంతారావు, ఉపాధ్యక్షుడిగా బి.సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, కోశాధికారిగా పి.వెంకట్‌రావు, సభ్యులుగా కె.హరికృష్ణశర్మ, కె.విజ్జులత, కె.సరోజిని నియమితులైనట్లు తెలిపారు. వీరి పదవీ కాలం ఐదేళ్ల పాటు ఉంటుందన్నారు. నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ..సొసైటీ 1951లో ఏర్పాడిందని, ప్రస్తుతం 220 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం తరఫున తమ సొసైటీకి 20 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. సొసైటీ స్థలం కేటాయింపు కోసం త్వరలోనే రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని, హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌ను కలుస్తామన్నారు.

జాతీయ రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడిగా మనోహర్ రెడ్డి



సుందరయ్య విజ్ఞాన కేంద్రం: జాతీయ రెడ్డి సంక్షేమ సంఘం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల (ఏపీ, టీఎస్) ఉపాధ్యక్షుడిగా సైకం మనోహర్‌రెడ్డి నియమితులయ్యారు. శనివారం ఓసీ సంక్షేమ సంఘం, రెడ్డి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి తన కార్యాలయంలో నియమకపత్రాన్ని అందజేశారు. అనంతరం కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ..మనోహర్‌రెడ్డి ఐదేళ్ల నుంచి వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడంతోపాటు వాకర్స్ క్లబ్ హైదరాబాద్ సెంట్రల్ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. రెడ్డి సామాజిక సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న నేపథ్యంలో ఈ పదవిలో నియమించినట్లు తెలిపారు. మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ..పేదరెడ్డి సమస్యలతోపాటు ఓసీలో జరుగుతున్న విద్య, ఉద్యోగ రిజర్వేషన్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు సలిపెల రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.